
# తెలంగాణ రాష్ట్రంలోని MGNREGA కార్మికుల వేతన బదిలీలకు 7 రోజులకు బదులుగా కేంద్ర ప్రభుత్వం సగటున 24 రోజులు తీసుకుంటోంది.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం సెక్షన్ 3(3) ప్రకారం మస్టర్ రోల్ మూసివేసిన తేదీ నుంచి పక్షం రోజుల్లో కార్మికులకు వేతనాలు చెల్లించాలి. అలా చెల్లించని పక్షంలో, చట్టంలోని షెడ్యూల్ II లోని 29వ పేరా ప్రకారం మస్టర్ రోల్ మూసివేసిన పదహారవ రోజు కంటే ఆలస్యం అయిన ప్రతి రోజుకు వేతన బకాయిల్లో 0.05% చొప్పున ఆలస్యపు పరిహారం చెల్లించాలి.

మా [మునుపటి అధ్యయనాలలో](#) పలు రాష్ట్రాలలో ఉపాధి హామీ వేతన చెల్లింపులను ప్రాసెస్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణీత సమయం కంటే ఎక్కువ సమయం తీసుకుంటున్నారని మేము కనుగొన్నాము. అలాగే ఈ సంవత్సరంతో పాటూ గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో తెలంగాణలో ఉపాధి హామీ కార్మికులకు వేతనాల బదిలీలకు కేంద్రం తీసుకున్న సమయాన్ని పరిశోధించాలనుకుంటున్నాము.


MGNREGA చెల్లింపు ప్రక్రియలో రెండు దశలు ఉంటాయి. కార్మికులు తమ పని పూర్తి చేసుకున్న తర్వాత, మండల స్థాయిలో 'ఫండ్ ట్రాన్స్‌ఫర్ ఆర్డర్' (FTO) జనరేట్ చేస్తారు. ఆ FTOలు కేంద్రానికి డిజిటల్‌గా పంపబడుతుంది, దీనిని స్టేజ్ 1 అని పిలుస్తారు. స్టేజి 1-రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత. ఇలా పంపబడిన FTO లను కేంద్ర ప్రభుత్వం ప్రాసెస్ చేసి-వేతనాలను నేరుగా కార్మికుల ఖాతాలకు బదిలీ చేస్తుంది. దీన్ని స్టేజ్ **2** అంటారు, ఇది పూర్తిగా కేంద్రం బాధ్యత**.** చట్టం మార్గదర్శకాల ప్రకారం, స్టేజ్ 1ని 8 రోజుల్లో పూర్తి చేయాలి-స్టేజ్ 2 ని 7 రోజుల్లో పూర్తి చేయాలి. స్టేజ్ 1 మరియు స్టేజ్ 2 కలిసి పని పూర్తి ఐన 15 రోజుల లోపు పూర్తి కావాలి.




పటం *1: MGNREGA* వేతనాల చెల్లింపు ప్రక్రియ లో స్టేజ్ *1* మరియు స్టేజ్ *2* యొక్క ఇలస్ట్రేషన్

పరిశీలనకు ఉపయోగించిన పద్ధతి:


1. తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం అమలులో ఉన్న పంచాయితీలలో 1% కంటే కొంచెం ఎక్కువగా పంచాయతీలను (138-12,769 పంచాయితీలలో) రాండమ్ గా ఎంపిక చేసుకుని 2021-22 లో 18 జనవరి 2022 వరకు పని చేసిన కార్మికుల పేమెంట్ వివరాలను వెబ్సైటు నుండి డౌన్లోడ్ చేసాము.
2. మస్టర్ క్లోజర్ డేటా అందుబాటులో లేనందున, మేము మా విశ్లేషణను చెల్లింపు ప్రక్రియలో స్టేజి 2 కు మాత్రమే పరిమితం చేసాము.
3. FTO అప్లోడ్ చేసిన తేదీ, చెల్లింపు తేదీ ల మధ్య తెడా లెక్కించాం.
4. స్టేజి 2 కోసం పైన లెక్కించిన తెడా సగటు రోజులను లెక్కించాము.
5. 2021-22 సంవత్సరానికి 12 జనవరి, 2022 వరకు శాంపిల్ పంచాయితీలలో 2.16 లక్షల FTOలు కేంద్రానికి పంపబడ్డాయి. అందులో పేమెంట్ చెల్లింపు పూర్తి కాని లావాదేవీలను మినహాయించి **1.97** లక్షల లావాదేవీలను మాత్రం విశ్లేషించాము.
6. మొత్తం డేటా 18 జనవరి, 2022న https://nrega.telangana.gov.in/Nregs/ నుండి తీసుకున్నాం.




పటం *2:* మూడు ఆర్థిక సంవత్సరాల్లో స్టేజ్ *2* చెల్లింపులను క్లియర్ చేయడానికి కేంద్రం తీసుకున్న రోజుల సంఖ్య.


## పరిశీలనలు:

1. తెలంగాణ **MGNREGA** కార్మికులకు స్టేజ్ **2** చెల్లింపులను క్లియర్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం సగటున **24** రోజులు తీసుకుంటోంది.
2. **24.6%** (1.97 లక్షలలో 48,594) లావాదేవీలు 'FTO అప్లోడ్ చేసిన తేదీ' నుండి చెల్లింపుకు 30 రోజుల కంటే ఎక్కువ సమయం పట్టింది.
3. **20121-22** సం,,లో **'0-7'** రోజుల మధ్య క్లియర్ చేయబడిన లావాదేవీల శాతం కేవలం **16.8%.** ఇవి **2020-21** ఆర్థిక సంవత్సరంలో **66%** మరియు **2019-20**లో **72.2%** గా ఉన్నాయి. (పటం 3).




పటం *3:* రోజుల సంఖ్య-క్లియర్ చేయబడిన లావాదేవీలు*(%లో )*

4. కుల సమూహాలలో అత్యధికంగా SC కార్మికులకు స్టేజి 2వ దశను క్లియర్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం సగటున 31 రోజులు తీసుకుంటుంది. 2021-22 సంవత్సరానికి రాష్ట్రంలోని ఉపాధి హామీ కార్మికుల ప్రతి కుల వర్గానికి తీసుకున్న సమయాన్ని పటం 4 లో చూడొచ్చు.




పటం *4:* వివిధ కుల సమూహాలకు చెల్లింపులను ప్రాసెస్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న రోజుల సంఖ్య

5. 2019-2020 మరియు 2020-21 సంవత్సరాల్లో స్టేజి 2కు పట్టిన సమయంలో వివిధ కుల సమూహాలలో ఎటువంటి తేడాను మేము గమనించలేదు. 2019-20లో 'ఇతరులు'కు సగటున 9 రోజులు పడితే, SC, ST మరియు BC కేటగిరీలకు చెల్లింపులు 8 రోజులలో ప్రాసెస్ చేయబడ్డాయి, 2020-2021లో ఐతే ‘SC మరియు ఇతరులకు’ 10 రోజులు, BC మరియు STలకు 9 రోజులు పట్టింది.

స్టేజి 2 దశలో SC కులాలకు మిగిలిన వారికంటే ఎక్కువ సమయం పట్టడానికి కారణం-కులాల వారీగా FTOలు జారీ చేసే పద్ధతి ప్రవేశపెడుతూ మార్చి 2022 నెలలో కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన వివాదాస్పద ఉత్తర్వులు. ఐతే 1 నవంబర్, 2021న  కేంద్ర ప్రభుత్వం ఈ ఆర్డర్‌ను ఉపసంహరించుకుంది, కానీ ఈ ఉత్తర్వులు ఎప్పటినుండి అమలులోకి వస్తాయో చెప్పలేదు. మా క్షేత్ర పరిశీలనలో ఈ ఉత్తర్వులు ఈ రోజు నాటికి అమల్లోకి రాలేదని తెలుస్తుంది.

## ముగింపు

కరోనా వైరస్  కారణంగా తెలంగాణ రాష్ట్రంలోనూ, దేశవ్యాప్తంగా లక్షలాది మంది కార్మికులు తమ మనుగడ కోసం ఉపాధి హామీ పనులపై ఆధారపడి ఉన్నారు. ఈ నేపధ్యంలో చట్టంలోని నిబంధనల మేరకు వేతనాలు సకాలంలో అందేలా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. కానీ స్టేజి 2 దశలో జరుగుతున్న జాప్యాలు చట్టాన్ని ఉల్లంఘించడమే కాకుండా ‘స్వరాజ్ అభియాన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా’ కేసులో సుప్రీం కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా ఉన్నాయి. స్టేజి 2 దశలో జరుగుతున్న జాప్యానికి బాధ్యత వహిస్తూ కార్మికులకు ఆలస్యపు పరిహారం చెల్లించాలి.  పార్లమెంట్ సాక్షిగా గ్రామీణ ఉపాధి హామీ చట్టం కార్మికులకు, ఇచ్చిన చట్టబద్ధమైన హామీలకు కేంద్రం బాధ్యత వహించాలి.

నోట్ రూపొందించిన వారు: చక్రధర్ బుద్ధ, షామల కిట్టనే, సుగుణ భీమరశెట్టి, నవీన్ గజ్జలగారి మరియు వెంకట కృష్ణ కగ్గా

మరిన్ని వివరాల కోసం సంప్రదించండి:

Email: libtech.asara@gmail.com Phone: +91 92465 22344

https://libtech.in @LibTechIndia @libtechindia